మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె

# కృతి పుస్తకము

## 9 వ తరగతి

## తెలుగు ద్వితీయ/తృతీయ భాష



# 1. కృతి పత్రిక – వివరణ

'కృతి' అనగా క్రియ, ప్రక్రియ, మానసిక ప్రక్రియ మున్నగు అర్థములు గలవు 'ఆంగ్లంలో' కృతిని 'Activity' అంటారు. "An activity means an educational procedure designed to stimulate learning by first hand experience.

'కృతి అనునది నైపుణ్యాలతో కూడినది. ప్రస్తుతమున్న ప్రశ్న పత్రికను 'కృతిపత్రిక అంటారు. ఇందులోవున్న ప్రశ్నలను 'కృతులు' అంటారు. ఈ కృతుల ద్వారా విద్యార్థి నాల్గు రకాల నైపుణ్యాలను (వినడం, చదవటం, రాయడం, మట్లాడడం) పెంపొందించుకొనును. నైపుణ్యం అనునది మానసిక ప్రక్రియ, శారీరక ప్రక్రియ కాదు.

కృతులు నిజీజీవితానికి సంబంధించినవై యుండును. ఇందులో విద్యార్థి సొంత అభిప్రాయానికి ప్రాముఖ్యత నివ్వబడినది. కృతి పత్రిక చాలా ఆకర్షణీయంగా నుండుట వలన విద్యార్థి దానిని చూచుటతోడనే ఆహ్లాదాన్ని, ఆనందాను భూతిని పొంది, తక్కవ శ్రమకు లోనగును.

కృతుల ద్వారా విద్యార్థి నైపుణ్యాభివృద్ధి, ఆత్మస్థైర్యము, నిర్ణయాధికారము పెరుగును, అంతేగాక పఠన కౌశల్యం, ఆలోచనా శక్తి పెరుగును.

కృతులను నేర్చుకొనుట వలన విద్యార్థి జవాబులను కంఠస్థం చేయనవసరం లేదు. కృతి పత్రిక యందు ఎందుకు, ఏమి, ఎట్లు, ఎవరికి, ఎక్కడ, మొదలగు ప్రశ్నరూపములు తక్కువగా నుండుట వలన విద్యార్థికి పరీక్షా భయము తొలగిపోవును, తప్పిపోతానన్న భయము, 0 మార్కులు వస్తాయన్న సందేహం తొలగిపోవును:

# 2. కృతి పత్రికలో వచ్చిన మార్పులు

1) ప్రశ్నార్థక పద్ధతికి స్వస్తి.
2) వివిధ రకాల కృతులు నేర్చుకొనడం.
3) నిజ జీవితానికి దగ్గరగా లేఖన సామర్థ్యం.
4) కృతి పత్రికను ఆకర్షణీయ పద్ధతిలో అందించడం.
5) విద్యార్థి నేర్చుకోవడానికి, ఉపాధ్యాయుడు పరీక్షించడానికి మధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించడం.
6) పఠన, లేఖన నైపుణ్యాల మీద ఎక్కువ దృష్టి పెట్టడం.

# 3. వివిధ రకాల కృతులు

- వెబ్, ఫ్లోచార్ట్, మానచిత్రం, బ్రెయిన్ మాపింగ్, చెట్టుబొమ్మ మొ॥వాటిని పూర్తి చేయడం.
- మానచిత్రం చదవడం.
- బొమ్మలు చదవడం
- బొమ్మల స్కెచ్‌లు గీయడం
- స్వీయ స్పందన
- పదబంధాలు, పొడుపుకథలు
- జతపరచుట
- వేరుగా ఉన్న దానిని గుర్తించుట

- తప్పు/ఒప్పులు
- వాక్యాల అమరిక
- సమాచార వినిమయం < వెర్బల్ నుండి నాన్ వెర్బల్‌కు / నాన్ వెర్బల్ నుండి వెర్బల్‌కు మొ॥ రూపములు
- పట్టికలను పూర్తి చేయుట
- నానార్థములు, పర్యాయ పదములు, వ్యతిరేకార్థములు,
- అర్థములు, ఖాళీలు పూరించుట
- సరైన సమాధానాన్ని గుర్తించుట మొ॥ రూపములు

## 4. ప్రశ్నపత్రికను మార్పు చేయవలసిన ఆవశ్యకత

ప్రస్తుతమున్న ప్రశ్నపత్రిక స్థానంలో 'కృతిపత్రిక' రావడం జరుగుతున్నది.

1) ఈ పద్ధతి ద్వారా విద్యార్థి తన ఆలోచనలను స్వేచ్ఛగా ప్రకటించవచ్చును.
2) విద్యార్థి నాల్గు నైపుణ్యాలను పెంపొందించుకొనును.
3) ఈ కృతులను అభ్యసించుట వలన శబ్దసంపద పెరుగును.
4) కృతిపత్రిక అందమైన బొమ్మలతో, పట్టికలతో, అల్లికలతో మొదలగు వాటితో కూడి యుండుట వలన, ఇది చాలా ఆకర్షణీయంగా నుండి విద్యార్థికి ఆహ్లాదాన్ని, ఆనందానుభూతిని కల్గించును.
5) ప్రశ్నలు విద్యార్థికి భయాన్ని కల్గిస్తాయి.
6) ఏమిటి, ఎప్పుడు, ఎలా, ఎందుకు, ఎక్కడ, ఎవరు అనుప్రశ్నార్థక పద్ధతికి తక్కువ పరిధి.
7) మూల్యమాపనం స్థానంలో నిర్మాణాత్మక పద్ధతి.
8) ఉత్తీర్ణులు కావడం/కాకపోవడం మొదలగు పరిస్థితులు/కారణాలు చీకాకు పరుస్తాయి.
9) విద్యార్థులను తెలియని విషయాలు తెలుసుకోవడానికి ప్రోత్సహించుట.
10) పరీక్షలు అనేవి ఉత్సహంగా పాల్గొనెలా ఉండాలి.
11) నిజజీవితానికి దగ్గరగా పరీక్ష.
12) అధిక ప్రమాణంలో వున్న ఆలోచనా నైపుణ్యాలు.
13) సహజత్వానికి దగ్గరగా పరీక్షలు.
14) '0' మార్కుల గురించి భయాన్ని తొలగించవచ్చు.
15) ఒకరితో ఒకరు చర్చించుకొనే పద్ధతి.
16) పాఠ్యభాగ పరిచ్ఛేదాల మీద పరీక్ష.
17) విద్యార్థి కేంద్రబిందువు.
18) పరీక్షలు పరీక్షించడం కోసం కాదు.
19) అనియత పరీక్ష (Informal testing)
20) నేర్చుకోవడం, పరీక్షించడం అన్నవి సులభంగా, శ్రమ లేకుండా వుండడం.

# 5. సందేహాలను తొలగించుట

1) పాఠ్యపుస్తకం/హస్తపుస్తకంలో నున్న కృతులు కాకుండా, అపఠిత గద్యములకు వివిధ వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పిల్లల సాహిత్యానికి సంబంధించిన పుస్తకములు చదివి అందులో పిల్లల కృతులకు ఉపయోగపడే ఉదా॥లు గ్రహించి విద్యార్థి సందేహాలను వివిధ రకాల కృతుల ద్వారా తొలగించవచ్చును.

2) కృతిపత్రికలో సందేహాలు వస్తే వాటిని వేర్వేరు రకాల నైపుణ్యాల ద్వారా వివిధ రకాల కృతులతో తొలగించవచ్చును.

3) వివిధ రకాల అల్లికలు, ఫ్లోచార్ట్, మానచిత్రం, బ్రెయిన్ మాపింగ్, మానచిత్రం చదవటం, స్వీయస్పందనలు మొదలగు కృతుల ద్వారా కూడా విద్యార్థి సందేహాలను తొలగించవచ్చును.

4) మరికొన్ని సందేహాలను లేఖనైపుణ్యాల ద్వారా కూడా తొలగించవచ్చును.

# 6. మార్పు అనంతరం బోధన విధానం

పూర్వం ఉన్న ప్రశ్నపత్రిక స్థానంలో ఇప్పుడు 'కృతిపత్రిక' వచ్చినది. అందువలన ఉపాధ్యాయులు వివిధ రకాల కృతులను విద్యార్థులకు నేర్పి, అభ్యాసం చేయించవలసి వుంటుంది.

ఇందులో విద్యార్థి కేంద్రబిందువు. అందువలన ఉపాధ్యాయులు కేవలం సూచనలిచ్చిన వాటి సహాయంతో విద్యార్థి కృతిపత్రికను పరిష్కరించుకొనును. ఉపాధ్యాయులు ఇందులో విద్యార్థికి పఠనా శక్తిని పెంపొందించవలయును. దానిలో వచ్చిన కృతులను విద్యార్థి తన ఆలోచనా శక్తిచే సాధించుటకు ప్రయత్నించును. కృతులను ఉపాధ్యాయులు గద్యపద్యములందు, అపఠిత గద్యమునందు, ఉపవాచకమందు, లేఖననైపుణ్యంనందు అభ్యాసము చేయించవలసియుండును.

మొదట ఉపాధ్యాయులు ఏదైనా ఒక గద్యభాగాన్ని గ్రహించి, దానిని చదివి వినిపించవలెను. ప్రతి పరిచ్ఛేదమునకున్న స్వతంత్రప్రతిపత్తిని, ప్రాముఖ్యతను తెలియచేయవలెను. పిదప వివిధ కృతులనిచ్చి, విద్యార్థులను జవాబులను తయారుచేయమని అడగవలెను. విద్యార్థులు తమ ఆలోచనాశక్తి నుపయోగించి, తొందరగా ఆకృతులను సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి పరిచ్ఛేదములను మరికొన్నిటిని ఇచ్చి, వాటి క్రింద కృతులనిస్తే విద్యార్థులు వాటిని కూడా సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి కృతులన్నింటిని విద్యార్థి తన పఠనాశక్తిచే సాధించుట వలన ఈ పద్ధతి విద్యార్థికి చాలా సులభంగా, ఉత్సాహంగానుండి, ఆహ్లాదాన్ని కల్గించును. ఉపాధ్యాయులు కేవలం సలహాలు, సూచనలద్వారా విద్యార్థిని ఈ పద్ధతి ద్వారా తర్ఫీదు చేయవలెను.

# 7. నమూనా కృతులు
## (Specimen Activities)

### గద్యభాగం

1) కింది గద్యభాగమును చదివి సూచనానుసారం రాయండి:

($A_1$) కింది వాక్యములను ఎవరు ఎవరితో పలికిరి. (2)

(i) ''ఈ కాలపాశము వలన నన్ను విడిపించు దిక్కెవ్వరున్నారు?''

(ii) ''మిత్రుని మాట వినని దానికి ఫలిమిది''

పుట సంఖ్య 35 రెండవ పేరా ''కొంతకాలము జరిగిన వెనుక'' నుండి 36వ పుట 11వ లైను సంశయములేదు వరకు.

($A_2$) కింది వాటికి సరైన సమాధానాన్ని గుర్తించి పూర్తి వాక్యంలో రాయండి. (2)

(i) వల తయారు చేయబడిన నరము ________________

(అ) నులి నరము (ఆ) మేలినరము

(ఇ) కాలునరము (ఈ) గుండెనరము

(ii) నక్క నరము కోరకని వారము ________________

(అ) లక్ష్మీవారము (ఆ) మంగళవారము

(ఇ) బృహస్పతివారము (ఈ) భట్టారకవారము

(iii) మంచివారికి సహితము దుష్టుల వలన కలుగునది ________________

(అ) దౌర్జన్యము (ఆ) భయము

(ఇ) మోసము (ఈ) కష్టము

(iv) దుర్జన సాంగత్యము వలన ప్రాప్తించునవి ________________

(అ) లాభములు (ఆ) నష్టములు

(ఇ) సర్వానర్థములు (ఈ) పోట్లాటలు.

($A_3$) కింది పదములకు సరైన అర్థాలు రాయండి: (2)

(i) కాలపాశము = ________________ (ii) గూఢము = ________________

(iii) హరిణము = ________________ (iv) సాంగత్యము = ________________

($A_4$) ''చేటుగాలము దాపించినవాడు హితులమాట యేల వినును'' – అనుటలో మీ అభిప్రాయాన్ని రాయండి. (2)

2) దిగువ నీయబడిన గద్యభాగమును చదివి, సూచనానుసారం రాయండి: (అపఠిత గద్యము)

($A_1$) కింది ఖాళీలను సరైన పదములతో పూరించి పూర్తి వాక్యంలో రాయండి : (2)

(i) గ్రీకు దేశంలోని ఒలింపియాలో క్రీ.పూ. ________________ లో ఆటలపోటీలు ప్రారంభింపబడ్డాయి.

(ii) క్రీడోత్సవాల మధ్యనున్న వ్యవధిని ________________ అంటారు.

(iii) క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇచ్చినవారు ________________

(iv) ఒలింపిక్ పతాకం రూపుదిద్దుకున్న సంవత్సరం క్రీ.శ. ________________

క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని కలిగించడమే కాక శరీరానికి దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయి. అందువలన క్రీడలకు మానవ జీవితంలో ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆటలకు ఉన్న ప్రాముఖ్యతను ముందుగా గుర్తించి తగిన ప్రాధాన్యతను ఇచ్చిన వారు గ్రీసు దేశస్థులు. వీరు పలురకాల ఆటల్ని రూపొందించి పెద్ద యెత్తున పోటీలు నిర్వహించి చరిత్రలో ఘనతకెక్కారు.

గ్రీకు దేశంలోని ఒలింపియాలో క్రీ.పూ. 776లో ఆటలపోటీలు ప్రారంభింపబడ్డాయి. అందుకే ఆ పోటీలకు ఒలింపిక్ పోటీలు అన్న పేరు వచ్చింది. తరువాత ప్రతి నాలుగేళ్ళ కొకసారి ఒలింపిక్ క్రీడోత్సవాలు జరుపబడుతూ వస్తున్నాయి. ఈ క్రీడోత్సవాల మధ్యనున్న వ్యవధిని 'ఒలింపియాడ్' అంటారు.

క్రీ.శ. 1920లో ఒలింపిక్ పతాకం రూపుదిద్దుకుంది. ఇది బెల్జియం దేశంలోని మౌంట్‌వెంట్ నగరంలో మొదటిసారి ఎగురవేయబడింది. ఈ పతాకంలో తెల్లరంగు గుడ్డపై గొలుసులుగా అమర్చిన నీలము, పసుపు, ఆకుపచ్చ, ఎరుపు, నలుపు రంగుల వలయాలు చిత్రింపబడి వుంటాయి. ఇది ఐదు ఖండాల మధ్యగల స్నేహ సహకారాన్ని, సుహృద్భావాన్ని ప్రతిబింబింపజేస్తుంది.

| | |
|---|---|
| ($A_2$) ఆటల ప్రాముఖ్యతను గూర్చి మీ అభిప్రాయాన్ని రాయండి. | (2) |

## పద్యభాగం

3) కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి.

($A_1$) కింది ఖాళీలను సరైన పదములతో పూరించి రాయండి : (2)

(i) జీవితాన్ని కుదిపేశాక బ్రతకడమనేదే ________________ సమస్య.

(ii) చెత్తకుప్పలమీద పర్చుకున్న ________________ బాల్యం స్ట్రీట్ చిల్డ్రన్.

(iii) ________________ సలాం కొట్టి వాళ్ళు బయలుదేరుతారు.

(iv) పాలు తాగాల్సిన బాల్యం ________________ వేటలో చేజారిపోయింది.

పుట సంఖ్య 26– 1 నుండి 4 పద్యములు.

($A_2$) కింది పదాలకు సరైన అర్థాలు రాయండి : (2)

(i) సంక్షోభం = ________________ (ii) సలాంకొట్టు = ________________

(iii) బ్రతుకుభారం = ________________ (iv) శాపగ్రస్త బాల్యం = ________________

($A_3$) కింది పదాలకు వ్యతిరేకార్థములు రాయండి : (2)

(i) బాల్యం x ________________ (ii) సూర్యోదయం x ________________

(iii) అమావాస్య x ________________ (ii) పగలు x ________________

| | |
|---|---|
| ($A_4$) స్ట్రీట్ చిల్డ్రన్ బాల్యం చేజారి పోయిన వైనాన్ని తెలియజేయండి. | (2) |

## ఉపవాచకం

4) కింది గద్యభాగమును చదివి సూచనానుసారం రాయండి:

($A_1$) కింది వాక్యాలను ఎవరు ఎవరితో పలికిరి: (1)

(i) "రామన్నా! విచారపడకు నాయనా! నువ్వు చావనక్కరలేదు.

(ii) "రామన్నా! అదుగో చూడు – నీ గొర్రెలకి రెక్కలు మొలిచాయి.

పుట సంఖ్య 87లో 3 నుండి 6 పేరాల వరకు అనగా ''రామన్న పెరిగి పెద్దవాడయ్యాడు నుండి ..... అదృశ్యమైపోయింది'' వరకు.

($A_2$) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి : (1)

(i) అందరూ రామన్నను ________________ రామన్న అనేవారు

(ii) రామన్న అమాయకత్వానికి జాలిపడి ________________ ప్రత్యక్షమైంది.

($A_3$) రామన్న అమాయకత్వాన్ని గూర్చి మీ అభిప్రాయాన్ని రాయండి. (2)

## వ్యాకరణము

5) పాఠ్యప్రణాళిక ననుసరించి పాఠ్యపుస్తకంలోనున్న వాక్యాంగములు, భాషాభాగములు, విభక్తి-ప్రత్యయములు, సంధులు, సమాసములు చదువుకొనవలెను.

## లేఖననైపుణ్యం

6) **లేఖలు :** (అనధికార మరియు అధికార లేఖలు) - (5)

(i) దీపావళి పండుగకు మీ పట్టణమునకు ఆహ్వానించుచు మీ స్నేహితుకను లేఖ రాయండి.

**(లేదా)**

'విద్యుత్ కోత నివారణ' గురించి స్థానిక డివిజినల్ ఇంజనీర్, రాష్ట్ర విద్యుత్ శాఖ, కళ్యాణ్ వారికి లేఖ రాయండి.

(ii) పరీక్ష ఫీజు కట్టుటకై డబ్బు పంపమని తండ్రిగారికి లేఖ రాయండి.

**(లేదా)**

నీ సైకిలు పోయినదని ఫిర్యాదు చేస్తూ సబ్ ఇన్‌స్పెక్టరు, వడాల పోలీస్ స్టేషన్, ముంబయి వారికి లేఖ రాయండి.

(iii) వరద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత మన అందరి మీదనునున్నదని తెలియజేస్తూ స్నేహితునకు లేఖ రాయండి.

**(లేదా)**

వరదబాధితులను ఆదుకోవలసిందిగా అభ్యర్థిస్తూ కమీషనర్, బృహన్ముంబయి మహానగర పాలికా, ముంబయి - 400 001, వారికి లేఖ రాయండి.

7) **మాదిరి నివేదికలు :**

(i) మీ పాఠశాలలో జరిగిన క్రీడోత్సవము/వార్షికోత్సవములను గురించి నివేదిక రాయండి.

(ii) మీరు చూచిన వైజ్ఞానిక ప్రదర్శన గురించి నివేదిక రాయండి.

(iii) మీ పాఠశాలలో జరిగిన రక్తదాన శిబిరం గురించి పాఠశాల మ్యాగజైనులో నివేదిక రాయండి.

**8) సంభాషణలు :** (5)

(i) కాలిదెబ్బలకు వైద్యం చేయించుకోవడానికి వెళ్ళినపుడు విద్యార్థికి వైద్యునితో జరిగిన సంభాషణను కింది అంశాల ఆధారంగా రాయండి.

కబడ్డీ ఆడటం | దెబ్బతగలడం

నొప్పి | ఫస్ట్‌ఎయిడ్

మందులు | కాపడం

పథ్యం

విద్యార్థి : నమస్తే డాక్టర్!

డాక్టర్ : నమస్తే జావెద్! ఎలా ఉన్నావు? కుంటుతున్నావెందుకు?

విద్యార్థి : మా పాఠశాలలో కబడ్డీ ఆడుతుంటే కాలిబొటన వేలికి దెబ్బతగిలింది. చాలా రక్తంపోయి నొప్పి బాగా ఉందండీ. వెంటనే మా టీచర్ పసుపు పెట్టి ఫస్ట్‌ఎయిడ్ చేశారు.

డాక్టర్ : పుసుపు పెట్టి మీ టీచర్ మంచి పని చేశారు ఇన్‌ఫెక్షన్ రాకుండా.

విద్యార్థి : అవును డాక్టర్‌గారూ! మోకాలు బాగా కమిలింది కాపడం పెడుతున్నాను.

డాక్టర్ : మంచి పద్ధతి జావెద్! దెబ్బని ప్రతి పూటా డెట్టాల్ నీళ్ళతో కడిగి నేనిచ్చే మందు పెట్టు. దుమ్ము తగలనీయకు.

విద్యార్థి : సరేనండీ! పథ్యం చెయ్యమంటారా?

డాక్టర్ : అవసరం లేదు. బలమైన ఆహారం తీసుకో.

విద్యార్థి : సరే డాక్టర్‌గారూ! మళ్ళీ ఎప్పుడు రావాలండీ.

డాక్టర్ : రెండు మూడు రోజుల్లో గాయాలు తగ్గకపోతే రావాలి.

విద్యార్థి : అట్లాగే! వస్తాను, నమస్కారం డాక్టర్!

## మాదిరి సంభాషణలు:

(i) బోనఫైడ్ సర్టిఫికెట్ కొరకు విజ్ఞప్తి చేయడానికి వెళ్ళినపుడు ప్రిన్సిపల్‌తో జరిగిన సంభాషణకు కింది అంశాల ఆధారంగా రాయండి.

- ఎన్.సి.సి.లో ప్రవేశం
- కవాతు
- ఆత్మవిశ్వాసం
- ధన్యవాదాలు

(ii) పత్రికా విలేఖరితో పాఠశాల వార్షికోత్సవం గురించి ఫోన్‌లో వివరించే సంభాషణను కింది అంశాల ఆధారంగా రాయండి.

- పాఠశాల వార్షికోత్సవం
- కలం, కాగితం
- ముఖ్య అతిథి

- ఉపన్యాసం
- ఉత్తేజకరం
- బహుమతులు
- పాటలు
- నృత్యాలు

9) అసంపూర్ణ సమాచారం ఆధారంగా లిఖిత సమాచారం రాయండి. (40-50 పదాలలో) (5) (Non-Verbal to verbal)

(i) జాలము (Web) :




(ii) ప్రకటనలు : (5)

కింది ప్రకటనను చదివి 40-50 పదాలలో లిఖిత సమాచారం రాయండి.



(ii) **మాదిరి ప్రకటన :**




పుర ప్రజలకు విజ్ఞప్తి :

ముత్యాల రెడ్డి పల్లె గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి,

ఇందు మూలముగా పుర ప్రజలకు తెలియజేయడమేమనగా ______ మీరు నీటిపన్ను గ్రామపంచాయతీ వారికి డిసెంబరు 31వ తేదీలోగా చెల్లించవలయునని తెలియజేయడమైనది. నీటి పన్నును చెల్లించని యెడల సదరు మీ నీటి కనెక్షన్లు తొలగించబడును. కావున మీరు నీటి పన్ను సకాలములో చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడగలరని ఆశిస్తున్నాము.

(iii) **ఫ్లోచార్టు**




పై ఫ్లో చార్టు ఆధారంగా 40-50 పదాలలో కాగితం తయారుచేయు విధానాన్ని రాయండి.

(iv) చెట్టు బొమ్మ (Tree diagram) :

కింది చెట్టు బొమ్మ ఆధారంగా 40-50 పదాలలో లిఖిత సమాచారం రాయండి.



10) కింది సమాచారాన్ని చదివి దాని కింద ఇచ్చిన కృత్యములు చేయండి : **(Verbal to Non-Verbal)** (5)

(i) పేక్ట్‌ఫైల్ (Fact File) :

నీవు సదర్శించిన మాథెరాన్‌ను గురించి పేక్ట్‌ఫైల్ తయారు చేయుము.

## మాదిరి ఫేక్ట్ ఫైల్:

| | | |
|---|---|---|
| వెళ్ళవలసిన స్థలం | : | మాథెరాన్ |
| ప్రయాణపు తీరు | : | రైలు, బస్సు, కారు |
| ముంబయి నుండి దూరము | : | 90 కి.మీ. |
| వాతావరణం | : | వేసవిలో చల్లగా, శీతాకాలంలో చలిగా నుండును. |
| చూడవలసినవి | : | వేర్వేరు పాయింట్లు చూచుట |
| ఇంకా చేయవలసినవి | : | బట్టలు, టోపీ, బంతి, మొ॥నవి కొనుట |

**ఫేక్ట్ ఫైల్స్ :**

(i) దీపావళి సెలవులలో నీవు సందర్శించిన చారిత్రక ప్రదేశం గురించి ఫేక్ట్ ఫైల్ తయారు చేయుము.

(ii) మహారాష్ట్రలో మీరు సందర్శించిన ముఖ్యమైన యాత్రా స్థలమును గూర్చి ఫేక్ట్ ఫైల్ తయారు చేయండి.

(ii) లీఫ్‌లెట్ (Leaflet) :

కింది విషయాన్ని చదివి 'లీఫ్‌లెట్'ను తయారు చేయండి :

ఈ.యస్.ఐ. హాస్పిటల్‌వారు బుధవార్‌పేట, పుణె నందు రక్తదాన శిబిరమును గణతంత్ర్య దినోత్సవమునాడు ఏర్పాటు చేయుచున్నారు. డా. ఆర్.సి. పాటిల్‌గారు దానిని ప్రారంభోత్సవం చేయుదురు. రక్తము దానమిచ్చేవారికి ముందుగా వైద్య చికిత్స చేయబడును మరియు అల్పాహారము దాతలకు ఇవ్వబడును. కావున అందరు పాల్గొనవలసినదిగా మనవి.

## మాదిరి లీఫ్‌లెట్ :-

| | | |
|---|---|---|
| కార్యక్రమం | : | రక్తదాన శిబిరం |
| ముఖ్య అతిథి | : | డా. ఆర్.సి. పాటిల్ |
| ఏర్పాటు చేయువారు | : | ఈ.యస్.ఐ హాస్పిటల్ వారు |
| వేదిక | : | బుధవార్‌పేట, పుణె. |
| నిబంధనలు | : | రక్తదానమునకు ముందు ఉచిత వైద్య చికిత్స చేయబడును.<br>రక్తధాతలందరకి అల్పాహారము ఇవ్వబడును. |
| విజ్ఞప్తి | : | అందరూ తప్పక పాల్గొనండి. |

**11. ఉపన్యాసాలు:** (5)

(i) 'బాలల దినోత్సం' సందర్భంగా ''నేటి బాలలే రేపటి పౌరులు'' అన్న విషయాన్ని సమర్థిస్తూ కింది అంశాల ఆధారంగా ఉపన్యాసం ఇమ్ము.

- బాలల విద్యపై తీసుకోవలసిన జాగ్రత్తలు
- ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు
- బాలలను జాతీయ విలువలను గూర్చి ప్రేరేపించుట
- బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటకు కారణము

## మాదిరి ఉపన్యాసాలు :-

(i) ఉపాధ్యాయ దినోత్సవమును గూర్చి ఉపన్యాసమిమ్ము.

(ii) రక్తదాన ప్రాధాన్యతను తెలియజేస్తూ ఉపన్యాసమిమ్ము.

**12) అభిప్రాయ వ్యక్తీకరణ : (Views and Counter-Views)** (5)

(i) 'టపాకాయలు కాల్చడం' – అను విషయంపై మీ అభిప్రాయాన్ని కింది అంశాల ఆధారంగా ఒక పేరా రాయండి.

అభిప్రాయాలు :

- ఆనందానకి సంకేతం
- వాతావరణ కాలుష్యం
- చిన్న పిల్లల సంతోషం

(ii) ''పెద్దలు మనకు మార్గదర్శకులు'' – ఈ విషయంపై నీ అభిప్రాయాన్ని వ్యక్తపరచుము

(iii) ''మొబైల్ ఫోనులు స్కూలులో అనుమతించరాదు'' – ఈ విషయంపై నీ అభిప్రాయాన్ని వ్యక్తపరచుము.

సరళ : మా అమ్మాయి మొబైల్ కావాలంటోంది. నాకు మాత్రం కొని ఇవ్వాలని లేదు.

విమల : నాకు కూడా అదే సమస్య. మన పిల్లలు చిన్నవాళ్ళు ఎంతసేపు ఫోనులో ఆడటం, ఎస్ఎమ్ఎస్‌లు పంపడం చేస్తూ సమయాన్ని వృధా చేస్తారు.

సరళ : నిజమే. మన చిన్నతనంలో మనకి ఇవన్నీ ఎక్కడివి?

విమల : మనమంతా స్కూలు యాజమాన్యం వారికి పాఠశాలలో మొబైలు తీసుకురావడం నిషేధించమని ఒక వినతి పత్రం రాద్దాం.

**13) మాదిరి సామెతలు :** (5)

(i) ''కలిసి వుంటే కలదు సుఖం''.

(ii) ''సంతోషమే సగము బలం''.

(iii) ''నవ్వు నాలుగు విధాల చేటు''.

(iv) ''మెరిసేటన్నీ బంగారము కావు''.

**14) అంశాల ఆధారంగా కథలు:** (5)

(i) అడవి ________ సింహం ________ జంతువులన్నింటిని ________ ఇష్టం వచ్చినట్లు చంపి తినుట ________ జంతువులన్ని ఒక నిర్ణయానికి వచ్చుట ________ కుందేలు వంతు ________ కుందేలు ఆలోచించుట ________ ఆలస్యంగా ________ వద్దకు వెళ్ళుట. సింహం కోపించుట. దారి మధ్యలో వేరొక ________ కనబడిందని చెప్పుట. దాన్ని చూపిస్తానంటూ ________ దగ్గరకు తీసుకెళ్ళుట కోపంతో నున్న సింహం ________ తొంగిచూచుట. నీటిలో తన ________ వేరొక సింహమని భావించి ________ దుముకుట. జంతువులన్నీ చాలా ________

నీతి = ____________________

(ii) ఒక రైతు ________ నాలుగు ఎద్దులు ________ జట్టుగా ఉండుట ________ గడ్డి మేయడానికి ________ అడవికి వెళ్ళుట ________ కొన్ని దినములు గడచుట ________ ఒకనాడు ________ పులి చూచుట ________ వాటిని చంపబోవుట ________ అవి నాలుగు కలిసి తరుముట ________ కొన్నాళ్ళ తర్వాత ________ అవి పోట్లాడుకొనుట ________ వేర్వేరు పొలాలలో మేయసాగుట ________ పులి గమనించుట ________ ఒక్కొక్క దానిని సులువుగా చంపి తినుట.

నీతి = ____________________

**15) సారాంశ లేఖనం** (అపఠిత గద్యం) **:** (5)

కింది గద్యమును చదివి ఐదు ప్రశ్నలను తయారు చేయండి :

విజయనగర రాజ్యస్థాపకులైన హరిహర, బుక్కరాయలు ప్రతాపరుద్రుని వద్ద ప్రధానోద్యోగులుగా ఉండేవారు. వీరిద్దరు అన్నదమ్ములు, ప్రతాపరుద్రునికి దగ్గర బంధువులు. కాకతీయ రాజ్య పతనానంతరం వీరిద్దరు అనెగొంది వెళ్ళి అక్కడ అప్పటికే రాజ్యం చేస్తున్న జంబుకేశ్వరుడను కన్నడ రాజు వద్ద ఉద్యోగులుగా చేరారు. జంబుకేశ్వరుడను ఢిల్లీ రాజయిన మహమ్మద్ తుగ్లక్‌కు జరిగిన యుద్ధంలో వీరిద్దరిని నవాబు ఖైదీలుగా ఢిల్లీ తీసుకువెళ్ళాడు.

ఢిల్లీ వెళ్ళిన మీదట వీరిద్దరు మహమ్మదీయ మతాన్ని స్వీకరించారు. తిరిగి అనెగొందిలో కల్లోల పరిస్థితులేర్పడటంవల్ల, ఢిల్లీ పాదుషా వీరిద్దరినీ విడుదల చేసి అనెగొంది రాజ్యము పరిపాలించవలసినదిగా పంపి వేశాడు. తిరిగి వచ్చిన మీదట విద్యారణ్యులను ఒక పండితుని సలహాపై వీరు హిందూమతాన్ని తిరిగి స్వీకరించి, ఢిల్లీ పాదుషాను ధిక్కరించి స్వతంత్రంగా విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు మధ్యగా కీలక ప్రాంతంలో వీరు రాజ్యాన్ని స్థాపించారు తత్ఫలితంగా విజయనగర రాజులు కృష్ణకు దక్షిణంగా వుండే ఆంధ్ర, కర్ణాటక, తమిళ ప్రాంతాలన్నిటినీ తమ పాలన క్రిందకు తెచ్చుకోగలిగారు.

ప్రశ్నలు:–

(1) విజయనగర సామ్రాజ్యము ఎచ్చట స్థాపించబడినది?

(2) విజయనగర సామ్రాజ్యమును ఎవరు స్థాపించిరి?

(3) హరిహర, బుక్కరాయలు హిందూ మతాన్ని తిరిగి స్వీకరించుటకు గలకారణమేమి?

(4) అనెగొంది రాజ్యమును పరిపాలించవలసినదిగా ఎవరు, ఎవరిని పంపిరి?

(5) హరిహర, బుక్కరాయలు అనెగొంది వెళ్ళుటకు గల కారణమేమి?

**(లేదా)**

పై గద్యభాగమును చదివి గద్యసారాంశమును మూడవ వంతునకు సంక్షిప్తీకరించి రాయండి : (5)

**16) సంక్షిప్తీకరణ :**

విజయనగర రాజ్యస్థాపకులయిన హరిహర, బుక్కరాయలు జంబుకేశ్వరురుని వద్ద ఉద్యోగులుగా చేరారు. ఢిల్లీ రాజయిన మహమ్మద్ తుగ్లక్ జంబుకేశ్వరుని ఓడించి వీరిద్దరిని ఖైదీలుగా ఢిల్లీ తీసుకెళ్ళి మహమ్మదీయ మతంలో చేర్చాడు. అనెగొందెలో తిరిగి కల్లోల పరిస్థితులేర్పడంతో వీరిని ఆ రాజ్యాన్ని పాలించవలసినదిగా పంపి వేశాడు. వీరు తిరిగి అచ్చటకి వచ్చి ఒక పండితుని సలహాపై హిందూ మతాన్ని స్వీకరించి ఢిల్లీ పాదుషాను ధిక్కరించి, కీలక ప్రాంతంలో రాజ్యాన్ని స్థాపించి స్వతంత్రంగా పాలించసాగారు.

# TELUGU 2/3 LANGUAGE
# Std. IX
# BLUE PRINT

**Unit wise Marks division**

| Type | Without Option | With Option |
|---|---|---|
| Prose | 20 | 20 |
| Poetry | 16 | 16 |
| Rapid Reading | 04 | 04 |
| Grammar | 10 | 15 |
| Writing Skill | 30 | 60 |
| Total | 80 | 115 |

**Marks wise Blue Print**

| Type | Without Option | With Option |
|---|---|---|
| Short Answers | 15 | 15 |
| Long Answers | 30 | 60 |
| Objective | 35 | 40 |
| Total | 80 | 115 |

**Activity wise Marks**

| Activity no. | Without Option | With Option |
|---|---|---|
| 1 | 20 | 20 |
| 2 | 16 | 16 |
| 3 | 04 | 04 |
| 4 | 10 | 15 |
| 5 | 10 | 20 |
| 6 | 10 | 20 |
| 7 | 10 | 20 |
| Total | 80 | 115 |

**Objective wise Marks**

| Objective | Marks |
|---|---|
| Knowledge | 16 |
| Understanding | 24 |
| Application | 20 |
| Skill | 20 |
| Total | 80 |

# TELUGU (22) (SECOND/THIRD LANGUAGE)
# నమూనా కృతిపత్రిక, 9వ తరగతి
# (Model Activity Sheet)
# Std. IX

**Time : 3 hours** **Max. Marks. 80**

## (విభాగము I : గద్యపఠనము, శబ్దసంపద మరియు వ్యాకరణము)

1(A) దిగువ నీయబడిన గద్యభాగమును చదివి సూచనాను సారం రాయండి.

($A_1$) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించి, పూర్తి వాక్యంగా రాయండి. (1)

(i) ద్రోణాచార్యుని ________________ పాండిత్యం గురించి ఏకలవ్యుడికి తెలుస్తుంది.

(ii) అరణ్యంలో ఒక ప్రదేశంలో ________________ ప్రతిష్ఠించుకుంటాడు.

మంచి గురువుకోసం అన్వేషిస్తున్న భీష్ముడు, ద్రోణుని చరిత్ర తెలుసుకొని, ఘనంగా సన్మానిస్తాడు. తన మనుమలకు శస్త్రాస్త్రవిద్యలు ఉపదేశించమని ప్రార్థిస్తాడు. ద్రోణుడు భీష్ముని కోరికను సంతోషంగా అంగీకరించటం జరిగిపోతుంది.

ఈ విధంగా కౌరవపాండవులకు ద్రోణుడు గురువౌతాడు ద్రోణాచార్యునియందు భక్తిశ్రద్ధలను కలిగి, క్షత్రియులకు కావలసిన సర్వవిద్యలను రాకుమారులు నేర్చుకుంటూ ఉంటారు.

ద్రోణాచార్యుని కోదండ విద్యాపాండిత్యం గురించి ఏకలవ్యుడికి తెలుస్తుంది. వెంటనే ఎంతో ఉత్సాహంతో హస్తినాపురం బయలుదేరుతాడు. రాకుమారులకు వివిధ విద్యలను చక్కగా ఉపదేశం చేస్తున్న ఆచార్యుని దర్శించేసరికి, ఏకలవ్యునిలోని ఉత్సాహం రెట్టింపవుతుంది. ‘‘సరిగా ఇటువంటి గురువు కోసమే తను యింతకాలంగా కలలు కంటున్నాడు. ఇన్నాళ్ళకు తన పుణ్యంపండి గురుదర్శన భాగ్యం లభించింది. ఇక గురువుగారి అనుగ్రహమే లభించవలసింది’’ అని ఏకలవ్యుడు భావిస్తాడు.

సమయ సందార్భాలు గమనించి, ద్రోణాచార్యులవారిని సమీపించి, వినయవిధేయతలతో శిరస్సు వంచి నమస్కరిస్తాడు. ఆ వెంట తెచ్చిన పట్టుతేనె, ఫలపుష్పాలు గురువుగారి పాదపద్మాలచెంత సమర్పించి, ‘‘స్వామీ! నన్ను ఏకలవ్యుడంటారు. హిరణ్యధన్వుడను ఎఱుకల రాజు నా తండ్రి . తమ దగ్గర విలువిద్య నేర్చుకోవాలనే ఆశతో వచ్చాను. నాపై దయజూపి నన్ను తమ శిష్యవర్గంలో చేర్చుకోండి అని ప్రార్థిస్తాడు.

పుట్టింది విద్యాగంధంలేని ఆటవిక జాతిలోనైనా, విద్య నేర్చుకోవాలనే తపనతో తన దగ్గరకు వచ్చిన ఏకలవ్యుడిని చూసి, ఆచార్యుడెంతో సంతోషిస్తాడు. అయితే ఆనాడు సమాజంలో కొన్ని కట్టుబాట్లు, చాలా కఠినంగా ఉండేవి ఆ కట్టుబాట్లను ఉల్లంఘించటం అంత సులభం కాదు. అందువల్లనే ద్రోణాచార్యుడు మృదువుగా ‘‘చిరంజీవీ! ఎఱుకల జాతిలో పుట్టిన నీకు ఎలువిద్యను వేరొకరు నేర్పవలయునా? అది నీకు వెన్నతో పెట్టిన విద్య. కనుక నా ఉపదేశం అనవసరం’’ అని బదులు పలుకుతాడు. పరుషవాక్కులతో తిరిస్కరించకుండా, అనునయంగా మాట్లాడి, ఆశీర్వదిస్తాడు. ఏకలవ్యుడు ఆచార్యుని సమాధానానికి బాధపడినప్పటికి నిరుత్సాహపడడు ఆయన ఆశీస్సునే ఉపదేశంగా భావించి, తన నివాసానికి చేరుకుంటాడు.

ద్రోణాచార్యుని ప్రతిరూపాన్ని మట్టితో మలచుకొని అరణ్యంలో ఒక ప్రదేశంలో ఆ ప్రతిమను ప్రతిష్ఠించుకుంటాడు. ఆ ప్రతిమను తన గురువుగా భావిస్తూ, శ్రద్ధాభక్తులతో పూజిస్తూ, ఏకాగ్రతను పెంపొందిచుకుంటూ, విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తాడు.

($A_2$) కింది వాక్యములను ఎవరు ఎవరితో పలికిరి: (2)

(i) "తమ దగ్గర విలువిద్య నేర్చుకోవాలనే ఆశతో వచ్చాను".

(ii) "అది నీకు వెన్నతో పెట్టిన విద్య. కనుక నా ఉపదేశం అనవసరం".

($A_3$) కింది పదాలకు సరైయన అర్థాలు రాయండి: (1)

(i) అన్వేషించుట = ________________ (ii) అంగీకరించటం = ________________

($A_4$) కింది పదాలకు వ్యతిరేకపదాలు రాయండి: (2)

(i) బాల్యం x ________________ (ii) నిరుత్సాహం x ________________

(iii) మంచి x ________________ (ii) సంతోషం x ________________

($A_5$) పై గద్యము ఆధారంగా ఏకలవ్యుడిని గూర్చి మీ అభిప్రాయాన్ని వ్యక్తపరచండి. (2)

(B) దిగువ నీయబడిన గద్యమును చదివి, సూచనానుసారం రాయండి.

($B_1$) కింది వాక్యాలను సరైన క్రమంలో అమర్చిరాయండి: (2)

(i) తెలుగులో పదకవిత అనగానే తాళ్ళపాక అన్నమాచార్యులు గుర్తుకు రావలసిందే.

(ii) అన్నమయ్య ఒక మనోవైజ్ఞానికుడు.

(iii) అన్నమాచార్యులు క్రీ.శ. 1408 మే నెల 9వ తేదిన జన్మించారు.

(iv) తిక్కన తరువాత పదాల్లో చక్కటి తేట తెలుగు పదజాలాన్ని, నుడికారాన్ని ప్రయోగించిన మహాకవి అన్నమయ్య.

అన్నమాచార్యులు క్రీ.శ. 1408 మే నెల 9వ తేదిన జన్మించారు. సలక్ష పదసాహిత్యానికి శ్రీకారం చుట్టి వేలకొలది పదాలు రచించి పదకవితా పితామహుడనీ, సంకీర్తనాచార్యుడనీ ప్రసిద్ధి చెందారు. శ్రీ అలమేలుమంగా వేంకటేశ్వర ముద్రాంకితమైన తన సంకీర్తనల ద్వారా భక్తి, నీతి, వైరాగ్య, తత్త్వ ప్రబోధం చేసి తాను తరించి మనలను తరింపచేశారు. సంగీత సాహిత్యాలను సమ్మేళనం చేసి పదరచన చేసే వారిని వాగ్గేయకారులంటారు. కవికంటే వాగ్గేయకారడు ప్రతిభా సంపన్నుడు. తెలుగులో పదకవిత అనగానే తాళ్ళపాక అనుమాచార్యులు గుర్తుకు రావలసిందే.

తిక్కన తరువాత పదాల్లో చక్కటి తేటతెలుగు పదజాలన్ని నుడికారాన్ని ప్రయోగించిన మహాకని అన్నమయ్య. దైనిక వ్యవహార ప్రకియలను, జీవన సరళిని ఆధారం చేసుకొని ఆధ్యాత్మిక, వైరాగ్య భావాలను పామరజనుల భాషానుడికారంతో మనసుకు హత్తుకొనేలా పదకవితలను రచించారు. అన్నమయ్య రచించిన శృంగార రచనల్లో కూడా అంతర్లీనంగా ఆధ్యాత్మిక, వైరాగ్య భావాలను మనం చూడవచ్చు. సామాన్య జన జీవన స్రవంతులతో అంతర్వాహినిలా విడదీయరాని అనుబంధంతో పెనవేసుకుపోయింది అన్నమయ్య సాహిత్యం.

అన్నమయ్య ఒక గొప్ప మనోవైజ్ఞానికుడు. భక్తి, జ్ఞాన, వైరాగ్య భావాలను చాలామటుకు బలవంతవు బోధనగా కాక సూటిగా, సున్నితంగా చెప్పీచెప్పనట్లు సంకీర్తనల్లో సంక్షిప్తపరిచారు. ఏ వయసుకు తగ్గట్టు ఆ వయసులో ఇష్టపడే కార్యకలాపాలను ఉటంకిస్తూ భక్తి భావాలను ఉద్బోదిస్తాయి అన్నమయ్య సంకీర్తనలు.

($B_2$) కింది ఖాళీలను సరైన పదములతో పూరించండి : (2)

(i) సంగీత సాహిత్యాలను సమ్మేళనం చేసి పదరచన చేసే వారిని ________________ అంటారు.

(ii) కవికంటె వాగ్గేయకారుడు ________________

($B_3$) కింది పదాలను మీ సొంత వాక్యాల్లో ప్రయోగించి రాయండి. (2)

(i) శ్రీకారం (i) ప్రసిద్ధిచెందు

($B_4$) కింది వాక్యములు పై గద్యము ఆధారంగా తప్పు/ఒప్పులలో ఏ రకమునకు చెందనవో గుర్తించి రాయండి. (2)

(i) అన్నమయ్య సంకీర్తనలు భక్తిభావాలను ఉద్బోధించవు.

(ii) అన్నమయ్య రచించిన శృంగార రచనల్లో కూడా అంతర్లీనంగా ఆధ్యాత్మిక, వైరాగ్య భావాలను మనం చూడవచ్చు.

(C) కింది గద్యమును చదివి, సూచించిన విధముగా కృత్యములు పూర్తి చేయండి:

($C_1$) ఈ కింది వాక్యములను ఎవరు ఎవరితో పలికిరి. (2)

(i) "నీకొడుకును నా వద్ద పనిలో పెట్టు అప్పు ఇస్తాను."

(ii) " ఈసారి అప్పు తీర్చకపోతే వాడిని మీ పనిలోకి పంపుతాను"

ఒక ఊరిలో ఒక పేదరైతు ఉండేవాడు. అతనికి ఒక కుమారుడు. ఎంతో తెలివైన వాడు. పాఠశాలలో ఎప్పుడూ మొదటి స్థానంలో ఉండేవాడు. తండ్రికి వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా ఉండేవాడు.

అయితే వరుసగా రెండు సంవత్సరాలు వర్షాలు లేకపోవడంతో పంటలు సరిగా పండలేదు. రైతు చేతుల్లో డబ్బు లేదు. అప్పుకై షాహుకారు దగ్గరకు వెళ్ళాడు. ఆ షాహుకారు దుర్మార్గుడు. "ఇది వరకు తీసుకున్న అప్పు ఇంకా తీర్చనే లేదు. నీ కొడుకును నావద్ద పనిలో పెట్టు. అప్పు ఇస్తాను" అన్నాడు. ఆ రైతుకు తన కొడుకు చదువు మధ్యలో మాన్పించడం ఇష్టం లేదు. అయ్యా వాడు పసివాడు. పని చేయలేడు. ఈ మారు పంటలు పండగానే అప్పు పూర్తిగా తీర్చివేస్తాను. ఈసారి తీర్చకపోతే వాడిని మీ పనిలోకి పంపుతాను, అంటూ ప్రాధేయపడ్డాడు. ఆ షరతుపై షాహుకారు అప్పు ఇచ్చాడు.

($C_2$) షాహుకారును గూర్చి మీ అభిప్రాయాన్ని గద్యమాధారంగా రాయండి. (2)

## (విభాగము II : పద్యపఠనము, శబ్దసంపద మరియు వ్యాకరణము)

2(A) దిగువ నీబడిన పద్యములను చదివి, సూచనానుసారం రాయండి.

($A_1$) కింది వాటికి సరైన సమాధానాన్ని ఎంచుకొని పూర్తి వాక్యంలో రాయండి. (2)

(i) కన్యక పూజించిన దేవత ________________

(అ) దుర్గా దేవి (ఆ) లక్ష్మీ దేవి

(ఇ) సరస్వతీ దేవి (ఈ) పద్మావతీ దేవి

(ii) కన్యక ఎవర్ని రక్షించమంది ________________

(అ) రాజుల్ని (ఆ) ఆడుబిడ్డల్ని

(ఇ) దైవాన్ని (ఈ) బ్రాహ్మణుల్ని

1. దుర్గ కొలనున గ్రుంకి పిమ్మట
రక్త గంధం, రక్త మాల్యం దాల్చి,
గుండం చుట్టు నిలిచిన
జనుల కిట్లనియెన్.

2. అన్నలారా! తండ్రులారా!
ఆలకించం డొక్క విన్నప
మాడు బిడ్డల కాసు కొనుటకు
ఆశలేదొక్కో!

3. పట్టమేలే రాజు అయితే
రాజు నేలే దైవ ముండడొ!
పరువు నిలుపను పౌరుషము మీ
కేల కలుగ దోకో!

4. విద్యనేర్చిన వాడు విప్రుడు
వీర్యముండినవాడు క్షత్రియు
డన్న పెద్దల ధర్మ పద్ధతి
మరచి, పదవులకై–

5. ఆశచేయక, కాసు వీసం
కలిగి వుంటే చాలుననుకొని
వీర్య మెరుగక, విద్య నేర్చక
బుద్ధి మాలినచో
కలుగవాయిక్కట్లు!

($A_2$) కన్యక ప్రజలకు హితబోధ చేసిన విధము (2)

($A_3$) కింది పదాలకు సరైన అర్థాలు రాయండి (2)

(i) రక్త గంధం = ______________ (ii) రక్త మాల్యం = ______________

($A_4$) కింది పదములను నిర్వచించండి : (2)

(i) విప్రుడనగా ______________ (ii) క్షత్రియుడనగా = ______________

(B) దిగువ నీబడిన పద్యములను చదివి, సూచనానుసారం రాయండి.

($B_1$) క్రింది ఖాళీలకు సరైన పదములను ఎంచుకొని పూర్తి వాక్యంలో రాయండి: (2)

(i) గొప్ప దేశాలు కోరినది ______________

(అ) మైత్రి (ఆ) ధనం

(ఇ) యుద్ధం (ఈ) రాజ్యం

(ii) నాయకులు ఇంద్రులయి ఏలినది ______________

(అ) స్వర్గాన్ని (ఆ) నరకాన్ని

(ఇ) ఇలను (ఈ) ముల్లోకాలను.

1. దేశనాయకు లెల్లరు దీక్షతోడ
ప్రజకు సేవలు చేయంగ ప్రతినఁబట్టి
ఆసనంబుల దిగి వేగ నరిగినట్లు
భక్తి భావము ప్రజలలో ప్రబలినట్లు
కంటి రంగారు బంగారు కలను నిదుర.

2. అగ్ర రాజ్యంబుగా దేశ మైనయట్లు
గొప్ప దేశాలు మైత్రిని కోరినట్లు
భ్రాతృ భావంబు లోకానఁ బఱగినట్లు
పంచశీలను మనము బోధించినట్లు
కంటి తనివార బంగారు కలను నేను.

3. భేదభావాల మనవారు వీడినట్లు
మనము మనదన్న భావన కలిగినట్లు
ఉన్న దానిని సమముగా దిన్నయట్లు
కంటి వైవారు బంగారు కలను నేను.

4. మనజులెల్లరు దివిజులై మనినయట్లు
కొసరి ప్రేమామృతంబును గ్రోలినట్లు
విశ్వ భారతి స్వర్గమై వెలసినట్లు
కంటి మనసార బంగారు కలను నిదుర.

($B_2$) కింది 'అ' యందలి పదములను విడదీసిన 'ఆ' యందలి సరియైన పదములతో జతపరచి రాయండి : (2)

| 'అ' | 'ఆ' |
|---|---|
| (i) నాయకులెల్లరు | (అ) కోరిన + యట్లు |
| (ii) కోరినట్లు | (ఆ) నాయకులు + ఎల్లరు |
| | (ఇ) కోరిన + అట్లు |
| | (ఈ) నాయకు + లెల్లరు. |

($B_3$) 'విశ్వభారతి స్వర్గమై వెలసినట్లు' – వివరించండి. (2)

($B_4$) కింది పదాలను మీ సొంత వాక్యములందు ప్రయోగించండి. (2)

(i) ప్రతినఁబట్టి = ________________ (ii) మైత్రిని కోరినట్లు = ________________

## (విభాగము III : ఉపవాచకం)

($A_1$) కింది ఖాళీలకు సరియైన సమాధానాన్ని ఎంచుకొని పూర్తి వాక్యంలో రాయండి. (1)

(i) చంద్రయ్య మర్యాద ________________ గారి సభకి వెళ్ళి ఫిర్యాదు చేశాడు.

(అ) రంగన్న (ఆ) రామన్న
(ఇ) లక్ష్మన్న (ఈ) సుబ్బన్న

(ii) వెంకటయ్య, చంద్రయ్య అనే ఇద్దరు వర్తకులు ______________ వ్యాపారం చేసేవారు.

(అ) వెండి (ఆ) బంగారు

(ఇ) ఇనుము (ఈ) రాగి.

ఒక ఊళ్ళో వెంకటయ్య, చంద్రయ్య అనే ఇద్దరు వర్తకులు ఇనుము వ్యాపారం చేసేవారు. పుట్లకొద్దీ ఇనుము కొని పరాయి దేశాలకి ఎగుమతి చేసేవారు. ఒకసారి కొన్ని పుట్ల ఇనుము తీసుకొని వాళ్లిద్దరూ విదేశాలకి వెళ్ళవలసి వచ్చింది. సరిగ్గా ప్రయాణమయే సమయానికి చంద్రయ్యకి తీవ్రంగా జ్వరమొచ్చింది. అందువల్ల వెంటకయ్య చంద్రయ్యని ఇంటి దగ్గరే ఉండి విశ్రాంతి తీసుకోమనీ, తను ఒక్కడే విదేశాలకి వెళ్ళి పని ముగించుకువస్తాననీ, చెప్పి బయలుదేరి వెళ్ళిపోయాడు.

వెంకటయ్య విదేశాలలో ఇనుము వ్యాపారం చేసి చాలా డబ్బు సంపాదించాడు. అంత డబ్బు ఒక్కసారిగా చేతుల్లో పడేసరికి వెంకటయ్య మనస్సులో ఒక దురాలోచన మెదిలింది. ఆ డబ్బులో చంద్రయ్యకి భాగమియ్యకుండా అంతా తను ఒక్కడే కాజెయ్యాలనుకున్నాడు. అందుకని ఆ డబ్బుతో బంగారం కొని రహస్యంగా ఒకచోట దాచి ఉంచాడు. ఆ సంగతి ఎవరికీ తెలియనీయకుండా కొంత కాలానికి, వ్యాపారంలో తనకేదో నష్టం వచ్చినట్టు తను దిగాలు పడిపోయినట్టు నటిస్తూ ఇంటికి తిరిగి వచ్చాడు.

చంద్రయ్య వెంకటయ్య వచ్చాడని తెలియగానే ఎంతో సంతోషంతో వెళ్ళి అతన్ని కలుసుకున్నాడు. ''ఇనుము బాగా అమ్ముడు పోయిందా? ఎంత డబ్బు వచ్చింది? అని ఆశగా అడిగాడు. వెంకటయ్య మాట తప్పిస్తూ ''డబ్బా లేదు డుబ్బా లేదు. నేను అక్కడ ఒక ఇల్లు అద్దెకు తీసుకుని ఇనుమంతా ఆ ఇంట్లో ఉంచాను. వ్యాపారస్తుల్ని కలుసుకోవడానికి బయట తిరుగుతున్న సమయంలో ఆ ఇనుముని ఎలుకలు ఎత్తుకుపోయాయి. ఏం చెయ్యను? ఇదంతా నా దురదృష్టం'' అని నిట్టూర్పు విడిచాడు. ఆ మాట విని చంద్రయ్య నిర్ఘాంతపోయాడు. ''ఇనుమును ఎలుకలు ఎత్తుకుపోవటమేమిటి? ఇది నమ్మతగిన విషయమేనా? అన్ని పుట్ల ఇనుము ఏమైపోయినట్టు?'' అని తనలో తను తర్కించుకున్నాడు. ఇంతలో ఏదో మోసం ఉందనీ, వెంకటయ్య తనతో అబద్ధమాడుతున్నాడనీ గ్రహించాడు. వెంటనే చంద్రయ్య మర్యాద రామన్నగారి సభకి వెళ్ళి ఫిర్యాదు చేశాడు.

($A_2$) కింది వాక్యములను ఎవరు ఎవరితో పలికిరి: (1)

(i) 'ఆ ఇనుముని ఎలుకలు ఎత్తుకుపోయాయి.''

(ii) ''ఇనుము బాగా అమ్ముడు పోయిందా?''

($A_3$) చంద్రయ్య, వెంకటయ్యలతో నీవు ఎవరిని, ఎందుకు సమర్థిస్తావు? (2)

## (విభాగము IV : వ్యాకరణము)

4(A) క్రింది వాక్యంలో గీతలు గీయబడిన రెండు పదములు ఏ వాక్యాంగములకు చెందినవో గుర్తించి రాయండి. (2)

శాస్త్రవేత్తలు విభిన్నవాదనలను వినిపిస్తున్నారు.

శాస్త్రవేత్తలు = ______

విభిన్నవాదనలు = ______

వినిపిస్తున్నారు = ______

(B) కింది వాక్యలలో గీతలు గీయబడిన రెండు పదములు ఏ భాషాభాగములకు చెందినవో గుర్తించి రాయండి : (2)

(i) భీష్ముడు ద్రోణున్ని ఘనంగా సన్మానించాడు.

భీష్ముడు = ____________ ఘనంగా = ____________

(ii) ఇవి ఓజోన్ పొరను దెబ్బతీస్తాయి

ఇవి = ____________

(C) కింది పదాలలో రెండింటిని విడదీసి, సంధి పేర్లను రాయండి (2)

(i) కౌరవేంద్రుడు = ____________ ____________

(ii) ఎవరున్నారు = ____________ ____________

(iii) ఉత్పలాక్షి = ____________ ____________

(D) కింది పదాలలో రెండింటికి విగ్రహవాక్యం వ్రాసి, సమాసముల పేర్లను తెల్పండి : (2)

(i) ఎనిమిది స్తంభాలు = ____________ ____________

(ii) తల్లిదండ్రులు = ____________ ____________

(iii) తుమ్మెద సంగీతం = ____________ ____________

(E) ఈ కింది వాక్యములలో గీతలు గీయబడిన ప్రత్యయములు, ఏ విభక్తులకు చెందినవో గుర్తించి రాయండి : (ఏ రెండింటికైనా) (2)

(i) ఈ కాలపాశము వలన నన్ను విడిపించు దిక్కెవరున్నారు ? ____________

(ii) రజాక్ బాబా సేవాదృక్పథంతో పనిచేస్తాడు. ____________

(iii) మీలో కొంతమందికి టైపింగ్‌లో అనుభవం లేకపోవచ్చు. ____________

## (విభాగము V : లేఖననైపుణ్యము)

5(A) దిగువ నీయబడిన ప్రధానాంశం ఆధారంగా లేఖ రాయండి. (5)

కంప్యూటర్ నేర్చుకొనుట అత్యావశ్యకము దాని వలన అధిక ప్రయోజనాలున్నాయి.

($A_1$) కంప్యూటర్ కోర్సులో చేరాలనుకుంటున్న విషయం తెల్పుతూ, కావలసిన డబ్బు పంపవలసినదిగా కోరుతూ తండ్రి గారికి లేఖ రాయండి.

(లేదా)

($A_2$) కంప్యూటర్ కోర్సు వివరాలు, ఫీజు, సమయము, సెలవులు తెలియజేయవలసినదిగా కోరుతూ డైరక్టర్, కూంప్యూటెక్, ఎ–2 రెండవ అంతస్తు, సిద్ధి వినాయక్ బిల్డింగ్, బుధవార పేట, పుణె వారికి లేఖ రాయండి.

(B) $B_1$ లేదా $B_2$ లలో <u>ఒక</u> దానికి జవాబు రాయండి: (౫)

| | |
|---|---|
| దహిహాండీని పగుల గొట్టునపుడు<br>తీవ్రప్రమాదములు ఎక్కువగా జరుగుట వలన<br>ప్రధానన్యాయ స్థానము, న్యూ ఢిల్లీ వారు<br>కింది ముఖ్య నిర్ణయాలను తీసుకొంటూ<br>వాటిని పాటించనట్లైతే అవి రద్దు చేయబడునని<br>వార్తాపత్రికలలో ప్రకటించడమైనది.<br>ముఖ్య నిర్ణయాలు:<br>• పిరమిడ్ 20 అడుగల కంటె ఎక్కువ ఎత్తు ఉండరాదు.<br>• 18 సం..ల కంటె తక్కువ వయస్సుగల పిల్లలు పాల్గొనరాదు | **($B_1$) నివేదిక :**<br>ప్రక్కన ఇవ్వబడిన వార్తాపత్రికలోని అంశాల ఆధారంగా మీ ప్రాంతంలో జరుపుకొను 'దహీహాండీ' ఉత్సవంపై ఒక 'నివేదిక' రాయండి.<br><br>(లేదా)<br><br>**($B_2$) సంభాషణ:**<br>ప్రక్కన ఇవ్వబడిన వార్తపత్రికలోని అంశాల ఆధారంగా మీ ప్రాంతంలో జరుపుకొను 'దహీహాండీ' ఉత్సవాన్ని గుర్చి నీమిత్రునితో సంభాషించుము. |

6(A) $A_1$ లేదా $A_2$ లలో <u>ఒక</u> కృత్యమును చేయండి. (౫)

($A_1$) దిగువ నీయబడిన అసంపూర్ణ సమాచారం ఆధారంగా లిఖిత సమాచారం రాయండి :




**(లేదా)**

($A_2$) దిగువ నీయబడిన సమాచారంను చదివి 'పై చార్టు' తయారుచేయండి :

రవి ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. నెలకు రు. 60,000/-లు సంపాదిస్తున్నాడు. దానిలో 45% ఆహారపదార్థాల కోసం 25% ఇంటి అద్దెకోసం, 20% తన వినోదావసరాల కోసం, 5% పనివాళ్ళ కోసం ఖర్చుచేస్తూ 5% మాత్రం దాచుకో గలుగుతున్నాడు. ఈ ఖర్చుని 'పై చార్టు' ద్వారా చూపండి.

(B) $B_1$ లేదా $B_2$ లలో ఏదైనా <u>ఒక</u> కృత్యమును చేయండి : (౫)

($B_1$) ఉపన్యాసం:

| | |
|---|---|
| పాఠశాల సూచనాఫలకం<br>– చెట్లునాటు కార్యక్రమ నిర్వహణ<br>– తేది : 21 జూన్, 2015<br>– సమయం : ఉదయం 9 గం..లకు<br>– వేదిక : పాఠశాలతోట | ప్రక్కన ఇవ్వబడిన సూచనా ఫలకంలోని అంశాల ఆధారంగా ఉపన్యాసం తయారు చెయ్యండి. |

**(లేదా)**

($B_2$) **అభిప్రాయ వ్యక్తీకరణ :**

''హెల్మెట్ ధరించడం వలన కలుగు లాభాలు'' – అను విషయం పై మీ అభిప్రాయాన్ని దిగువ నిచ్చిన సూచనల ఆధారంగా ఒక పేరా రాయండి.

సూచనలు :

- ఎక్కువ ధర
- మోయడానికి బరువు
- ఉక్కపోత
- రోడ్డు ప్రమాదాలు

7(A) $A_1$ లేదా $A_2$ లలో ఏదేని ఒక కృత్యమును చేయండి. (5)

($A_1$) దిగువ నీబడిన సామెతలలో ఒక దానిని 50-60 పదములలో వివరించండి.

(i) 'నిదానమే ప్రధానం'

(ii) 'ఆరోగ్యమే మహాభాగ్యము'

**(లేదా)**

($A_2$) దిగువ నీయబడిన అంశాల ఆధారంగా కథను రాసి, నీతిని తెల్పండి

కలుగులో ఎలుక ________ నీటిలో కప్ప ________ కాళ్ళకు తాడు ________ స్నేహబంధం ________ ఆకాశంలో గద్ద ________ పరుగెట్టడం ________ కాళ్ళకు బంధాలు ________ గద్ద తన్నుకుపోవడం ________ తొందర పాటు తగదు.

(B) దిగువ నీయబడిన $B_1$ లేదా $B_2$ లలో ఏదైనా ఒక కృత్యమును చేయండి : (5)

($B_1$) కింది గద్యమును చదివి ఐదు ప్రశ్నలను తయారుచేయండి.

రాజారావుకు ఇద్దరు కొడుకులు. వారిలో ఒకరికి తన వ్యాపార బాధ్యతలు అప్పగించాలని వారికో పరీక్ష పెట్టాడు. అందులో ఎవరు నెగ్గితే వారికి తన వ్యాపార బాధ్యతలు అప్పగించుటకు నిర్ణయించుకున్నాడు. ఇద్దరికి కొంత డబ్బు ఇచ్చి ''ఈ ఇంటికి పూర్తిగా నింపగల వస్తువులు ఈ ధనంతో కొనండి'' అని వారితో చెప్పాడు.

పెద్దకొడుకు డబ్బు తీసుకొని ఉన్నపళంగా మార్కెట్ వైపుకు వేగంగా వెళ్ళాడు. మార్కెట్టులో ఉన్న వస్తువులలో గడ్డి చాలా చౌకైన వస్తువని అతడు తెలుసుకున్నాడు. తండ్రి ఇచ్చిన మొత్తం డబ్బుతో గడ్డి కొన్నాడు. అయినా మొత్తం ఇంటిని నింపేందుకు అది సరిపోలేదు.

రెండవ కొడుకు తన తండ్రి అప్పజెప్పిన పని ఎంతో తెలివి తేటలతో పూర్తి చేయాలి అని మనసులో అనుకుని దాన్ని గురించి బాగా ఆలోచించాడు. ఆ తరువాత తండ్రి ఇచ్చిన డబ్బులో ఒక రూపాయితో క్రొవ్వొత్తిని కొని ఇంటికి తీసుకొని పోయి గదిలో క్రొవ్వొత్తి వెలిగించాడు. చూస్తుండగానే క్రొవ్వొత్తి వెలుగు ఇంటి మొత్తాన్ని నింపేసింది.

రాజారావు తన చిన్న కొడుకు తెలివితేటలకు సంతృప్తి చెంది చిన్న కొడుకుకు వ్యాపార బాధ్యతలు అపగించి అతనికి తోడుగా సహాయ సహకారాలు అందించమని పెద్దకొడుకుకు చెప్పాడు.

**(లేదా)**

($B_2$) పై గద్యమును చదివి, గద్యసారాంశమును మూడవ వంతునకు కుదించి రాయండి.

# TELUGU (22) SECOND/THIRD LANGUAGE
# Std. IX
# నమూనా ఉత్తర పత్రిక & మార్కింగ్ స్కీమ్
# (Model Answers & Scheme of Marking)

**Time : 3 hours** **Max. Marks. 80**

## విభాగము I : గద్యభాగము

1($A_1$) ఖాళీలను సరైన పదాలతో పూరించి రాయవలెను: 2 x ½ = 1 మార్కు

(i) కోదండ (ii) అప్రతిమను.

($A_2$) ఇచ్చిన వాక్యాలను ఎవరు ఎవరితో పలికిరో రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(i) ఏకలవ్యుడు ద్రోణునితో పలికెను. (ii) ద్రోణుడు ఏకలవ్యుడితో పలికెను.

($A_3$) పదాలకు సరియైన అర్థాలు రాయవలెను. 2 x ½ = 1 మార్కు

(i) వెదకుట (ii) ఒప్పుకొనడం

($A_4$) ఇచ్చిన పదాలకు వ్యతిరేక పదాలు రాయవలెను 4 x ½ = 2 మార్కులు

(i) యౌవనం (ii) ఉత్సాహం

(iii) చెడు (iv) దుఃఖం

($A_5$) ఏకలవ్యుడిని గూర్చి మీ అభిప్రాయాన్ని గద్యము ఆధారంగా రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

($B_1$) ఇచ్చిన వాక్యములను సరైన క్రమంలో అమర్చి రాయవలెను 4 x ½ = 2 మార్కులు

(i) అన్నమాచార్యులు క్రీ.శ. 1408 మే నెల 9వ తేదిన జన్మించారు.

(ii) తెలుగులో పదకవిత అనగానే తాళ్ళపాక అన్నమాచార్యులు గుర్తుకు రావలసిందే.

(iii) తిక్కన తరువాత పదాల్లో చక్కటి తేట తెలుగు పదజాలాన్ని నుడికారాన్ని ప్రయోగించిన మహాకవి అన్నమయ్య.

(iv) అన్నమయ్య ఒక మనో వైజ్ఞానికుడు.

($B_2$) ఖాళీలను సరైన పదములతో పూరించవలెను 2 x 1 = 2 మార్కులు

(i) వాగ్గేయకారులు (ii) ప్రతిభా సంపన్నుడు

($B_3$) ఇచ్చిన <u>రెండు</u> పదాలను సొంత వాక్యములందు ప్రయోగించి రాయవలెను 2 x 1 = 2 మార్కులు

($B_4$) గద్యము ఆధారంగా ఇచ్చిన రెండు వాక్యములు తప్పొప్పులలో ఏరకమునకు చెందినవో గుర్తించి రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) తప్పు (ii) ఒప్పు

($C_1$) ఇచ్చిన వాక్యములను ఎవరు, ఎవరితో పలికిరో రాయవలయును : 2 x 1 = 2 మార్కులు

(i) షాహుకారు రైతుతో పలికెను

(ii) రైతు షాహుకారుతో పలికెను

($C_2$) గద్యమాధారంగా షాహుకారు అభిప్రాయాన్ని రాయవలెను: 1 x 2 = 2 మార్కులు

## విభాగము II : పద్యభాగము

2($A_1$) ఖాళీలను సరియైన సమాధానములతో పూరించి రాయవలెను 2 x 1 = 2 మార్కులు

(i) కన్యక పూజించిన దేవత దుర్గాదేవి.

(ii) కన్యక ఎవర్ని రక్షించమంది ఆడుబిడ్డల్ని.

($A_2$) 2 నుండి 5 వరకు గల పద్యభావములను క్లుప్తముగా రాయవలెను 1 x 2 = 2 మార్కులు

($A_3$) పదాలకు సరైన అర్థాలు రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) ఎర్రని చందనం (ii) ఎర్రని పూలదండ

($A_4$) పదములను నిర్వచించి రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) విద్యనేర్చిన వాడు విప్రుడు.

(ii) వీర్యముండినవాడు క్షత్రియుడు.

($B_1$) ఖాళీలకు సరైన పదములను ఎంచుకొని పూర్తి వాక్యంలో రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) గొప్పదేశాలు కోరినది మైత్రి.

(ii) నాయకులు ఇంద్రులయి ఏలినది ఇలను.

($B_2$) జతపరచవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) నాయకులెల్లరు = నాయకులు + ఎల్లరు

(ii) కోరినట్లు = కోరిన + అట్లు

($B_3$) మానవులంతా దేవతలయి జీవించినట్లు, కొసరి ప్రేమామృతాన్ని సేవించిట్లు, విశ్వమంతా స్వర్గ సీమయై ప్రకాశించినట్లు ఆ బంగారు కలను నేను మనసారా కన్నాను. 2 మార్కులు

($B_4$) ఇచ్చిన రెండు పదాలను విద్యార్థి తన సొంతవాక్యములందు ప్రయోగించి రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

## విభాగము III : ఉపవాచకం

3($A_1$)ఖాళీలకు సరియైన సమాధానాన్ని ఎంచుకొని పూర్తి వాక్యంలో రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(i) చంద్రయ్య మర్యాద రామన్న గారి సభకి వెళ్ళి ఫిర్యాదు చేశాడు.

(ii) వెంకటయ్య, చంద్రయ్య అనే ఇద్దరు వర్తకులు ఇనుము వ్యాపారం చేసేవారు.

($A_2$) ఎవరు ఎవరితో పలికిరి: 2 x ½ = 1 మార్కు

(i) వెంకటయ్య చంద్రయ్యతో పలికెను

(ii) చంద్రయ్య వెంకటయ్యతో పలికెను

($A_3$) చంద్రయ్య, వెంకటయ్యలలో విద్యార్థి ఎవరిని, ఎందుకు సమర్థించునో గద్యమాధారంగా రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

## విభాగము IV : వ్యాకరణము

4(A) గీతలు గీయబడిన రెండుపదములు ఏ వాక్యంగములకు చెందినవో గుర్తించి రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

శాస్త్రవేత్తలు – కర్త

విభిన్నవాదనలు – కర్మ

వినిపిస్తునారు – క్రియ

(B) గీతలు గీయ బడిన రెండు పదములు ఏ భాషాభాగములకు చెందినవో గుర్తించి రాయవలెను 2 x 1 = 2 మార్కులు

(i) భీష్ముడు – నామవాచకము
ఘనంగా – విశేషణము

(ii) ఇవి – సర్వనామము

(C) రెండింటిని విడదేసి, సంధి పేర్లను రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) కౌరవ + ఇంద్రుడు = గుణసంధి

(ii) ఎవరు + ఉన్నారు = ఉకారసంధి

(iii) ఉత్పల + అక్షి = సవర్ణదీర్ఘసంధి

(D) రెండింటికి విగ్రహవాక్యం రాసి, సమాసముల పేర్లను రాయవలెను 2 x 1 = 2 మార్కులు

(i) ఎనిమిది సంఖ్యగల స్తంభాలు – ద్విగుసమాసము

(ii) తల్లియును, తండ్రియును – ద్వంద్వసమాసము

(iii) తుమ్మెద యొక్క సంగీతం – షష్ఠీ తత్పురుష సమాసము

(E) రెండు గీతలు గీయబడిన ప్రత్యయములు ఏవిభక్తులకు చెందినవో గుర్తించి రాయవలెను : 2 x 1 = 2 మార్కులు

(i) వలన – పంచమీ విభక్తి

(ii) తో – తృతీయా విభక్తి

(iii) కి – షష్ఠీవిభక్తి

## విభాగము V : లేఖననైపుణ్యం

4(A) ప్రధానాంశం ఆధారంగా $A_1$ లేదా $A_2$లలో ఒక లేఖను రాయవలెను: 1 x 5 = 5 మార్కులు

($A_1$) కంప్యూటర్ కోర్సులో చేరాలనుకుంటున్న విషయం తెల్పుతూ కావలసిన డబ్బు పంపవలసినదిగా కోరుతూ తండ్రిగారికి లేఖ రాయవలెను:

**(లేదా)**

($A_2$) కంప్యూటర్ కోర్సు వివరాలు, ఫీజు, సమయము, సెలవులు తెలియ జేయవలసినదిగా కోరుతూ డైరెక్టర్, కంప్యూటెక్ వారికి లేఖ రాయవలెను:

| | |
|---|---|
| 2 చిరునామాలకు | 2 మార్కులు |
| ప్రారంభమునకు | 1 మార్కు |
| విషయమునకు | 1 మార్కు |
| ముగింపునకు | 1 మార్కు |
| మొత్తము | 5 మార్కులు |

5(B) $B_1$ లేదా $B_2$లలో ఒక కృతికి జవాబు రాయవలెను : 1 x 5 = 5 మార్కులు

($B_1$) వార్తాపత్రికలోని అంశాల ఆధారంగా మీ ప్రాంతంలో జరుపుకొను 'దహీహండీ' ఉత్సవంపై ఒక 'నివేదిక' రాయవలెను.

**(లేదా)**

($B_2$) వార్తాపత్రికలోని అంశాల ఆధారంగా మీ ప్రాంతంలో జరుపుకొను 'దహీహండీ' ఉత్సవాన్ని గూర్చి నీ మిత్రునితో జరిపిన సంభాషణను రాయవలెను.

6(A) $A_1$ లేదా $A_2$లలో ఒక కృతికి జవాబు రాయవలెను 1 x 5 = 5 మార్కులు

($A_1$) 'పర్యావరణ కాలుష్యం'ను గూర్చి ఇచ్చిన అంశాల ఆధారంగా 40–50 పదాలలో లిఖిత సమాచార మీయవలెను.

**(లేదా)**

(A$_2$) 'పై చార్టు'ను సమాచారం ఆధారంగా తయారుచేయవలెను.




'పై చార్టు'

(B) B$_1$ లేదా B$_2$లలో <u>ఒక</u> కృతికి జవాబు రాయవలెను: 1 x 5 = 5 మార్కులు

(B$_1$) సూచనాఫలకంలోని అంశాల ఆధారంగా ఉపన్యాసం రాయవలెను.

**(లేదా)**

(B$_2$) 'హెల్మెట్ ధరించడం వలన కలుగు లాభాలు' - అను విషయంపై ఇచ్చిన సూచనల ఆధారంగా ఒక పేరా రాయవలెను.

7(A) A$_1$ లేదా A$_2$లలో <u>ఒక</u> కృత్యమునకు జవాబు రాయవలెను. 1 x 5 = 5 మార్కులు

(A$_1$) ఇచ్చిన రెండు సామెతలలో <u>ఒక</u> దానిని 50-60 పదములలో వివరించి రాయవలెను.

**(లేదా)**

(A$_2$) ఇచ్చిన అంశాల ఆధారంగా కథను రాసి నీతిని తెల్పవలయును :

| | |
|---|---|
| కథకు | 4 మార్కులు |
| నీతికి | 1 మార్కు |
| మొత్తము | 5 మార్కులు |

(B) B$_1$ లేదా B$_2$లలో <u>ఒక</u> కృత్యమునకు జవాబు రాయవలెను. 1 x 5 = 5 మార్కులు

(B$_1$) గద్యమును చదవి 5 ప్రశ్నలను తయారుచేయవలెను.
ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క మార్కు కేటాయించబడును

**(లేదా)**

(B$_2$) పై గద్యసారాంశమును మూడువవంతునకు కుదించి రాయవలెను.

# నమూనా కృతిపత్రిక (క్లుప్తముగా)
# తెలుగు (ద్వితీయ/తృతీయ భాష)

**9వ తరగతి** | **గరిష్ఠ మార్కులు : 80**

**కాలము : 3 గం|| లు**

## విభాగము I : గద్యభాగము

1 (A) పఠిత గద్యము (120 నుండి 150 పదముల వరకు) — 8 మార్కులు

(B) పఠిత గద్యము (120 నుండి 150 పదముల వరకు) — 8 మార్కులు

(C) అపఠిత గద్యము (50 నుండి 60 పదముల వరకు) — 4 మార్కులు

## విభాగము II : పద్యభాగము

2 (A) పద్య ఖండిక (4 లేదా 5 పద్యములు) — 8 మార్కులు

(B) పద్య ఖండిక (4 లేదా 5 పద్యములు) — 8 మార్కులు

## విభాగము III : ఉపవాచకము

3 (A) పఠిత గద్యము (50 నుండి 60 పదముల వరకు) — 4 మార్కులు

## విభాగము IV : వ్యాకరణము

4 (A) మూడు వాక్యాంగములలో రెండింటిని గుర్తించుట. — 2 మార్కులు

(B) మూడు భాషాభాగములలో రెండింటిని గుర్తించుట. — 2 మార్కులు

(C) మూడు విభక్తి ప్రత్యయాలలో రెండింటిని గుర్తించుట. — 2 మార్కులు

(D) మూడింటిలో రెండు పదములను విడదీసి సంధి పేరు రాయడం. — 2 మార్కులు

(E) మూడింటిలో రెండు పదములకు విగ్రహవాక్యం రాసి, సమాసనామం రాయడం. — 2 మార్కులు

## విభాగము V : లేఖననైపుణ్యం

5 (A) $A_1$, $A_2$లలో <u>ఒక</u> దానికి జవాబు రాయవలెను — 5 మార్కులు

($A_1$) అనధి కార లేఖను రాయవలెను (Informal)

**(లేదా)**

($A_2$) అధికార లేఖను రాయవలెను (Formal).

(B)$B_1$, $B_2$లలో <u>ఒక</u> దానికి జవాబు రాయవలెను: 5 మార్కులు

($B_1$) ఇచ్చిన అంశాల ఆధారంగా నివేదిక రాయవలెను.

**(లేదా)**

($B_2$) సంభాషణను రాయవలెను

6 (A)$A_1$, $A_2$లలో <u>ఒక</u> దానికి జవాబు రాయవలెను 5 మార్కులు

($A_1$) అసంపూర్ణ సమాచారం ఆధారంగా లిఖిత సమాచారం రాయడం (Non-Verbal to Verbal)

**(లేదా)**

($A_2$) ఇచ్చిన సమాచారాన్ని చదివి పట్టిక/గ్రాఫ్/ పైచార్టులను పూర్తిచేయడం (Verbal to Non-Verbal)

(B)$B_1$, $B_2$లలో <u>ఒక</u> దానికి జవాబు రాయవలెను: 5 మార్కులు

($B_1$) అంశాల ఆధారంగా ఉపన్యాసం రాయడం.

**(లేదా)**

($B_2$) ఇచ్చిన విషయంపై అభిప్రాయ వ్యక్తీకరణను రాయడం.

7 (A)$A_1$, $A_2$లలో <u>ఒక</u> దానికి జవాబు రాయవలెను: 5 మార్కులు

($A_1$) రెండు సామెతలనిచ్చి <u>ఒక</u> దానిని 50-60 పదములలో వివరించమని అడగడం

**(లేదా)**

($A_2$) అంశాల ఆధారంగా కథను రాయమని అడగడం

(B)$B_1$, $B_2$లలో <u>ఒక</u> దానికి జవాబు రాయవలెను 5 మార్కులు

($B_1$) అపఠిత గద్యమును చదవి, 5 ప్రశ్నలను తయారుచేయమని అడగడం (50-60 పదముల వరకు)

**(లేదా)**

($B_2$) పై గద్యమును చదివి గద్యసారాంశమును మూడవ వంతుకు సంక్షిప్తీకరించుట.